GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 11-06-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# అంబరాన్ని తాకిన ముత్యాలమ్మ దేవర మహోత్సవం

- అమ్మ ముత్యాలమ్మ.. చల్లగా చూడు తల్లి అంటూ.. పోటెత్తిన భక్తులు...
- అమ్మవారికి బోనాలు ఎత్తిన భక్తులు
- దేవర సందర్భంగా విశేష పూజలందుకున్న ముత్యాలమ్మ
- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు

2లో



## రూ. 21 వేలు పెడితే.. లక్షల్లో లాభాలంటూ..

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** వన్‌టైమ్ ఇన్వెస్ట్‌మెంట్ స్కీంలో రూ. 21 వేలు పెట్టుబడి పెడితే నెలకు లక్షల్లో లాభాలొస్తాయంటూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పినట్లు ఏఐతో ఫేక్ వీడియోలు తయారు చేసిన సైబర్‌నేరగాళ్లు మోసం చేస్తున్నారు. ఈ ఫేక్ వీడియోను ఫేస్‌బుక్‌లో చూసిన ఓ ప్రభుత్వ ఉద్యోగి రూ. 3.20 లక్షలు పోగొట్టుకున్నాడు. వివరాల్లోకి వెళితే .. రామంతాపూర్‌కు చెందిన ఓ ప్రభుత్వ ఉద్యోగి ఫేస్‌బుక్‌లో మార్చి నెలలో ఒక వీడియోను చూశాడు.

## రైతుల మేలు కోసమే రైతు నేస్తం..!

- పంట సాగుపై మెలకువలు పాటించాలి...!
- జిల్లా వ్యవసాయాధికారి మోహన్ రెడ్డి...!
- నవాబ్ పేట మండలంలో పలు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన మండలప్రత్యేక అధికారి...!



## అంగరంగ వైభవంగా తేళ్ల హరికృష్ణ పటేల్ జన్మదిన వేడుకలు

**కూకట్ పల్లి, జూన్ 10 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గంలో ధ్వని దినపత్రిక లో పనిచేస్తున్న సీనియర్ పాత్రికేయుడు, తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకుడు గా విధులు నిర్వహిస్తున్న తేళ్ల హరికృష్ణ పటేల్ జన్మదిన వేడుకలు కూకట్ పల్లి భాగ్యనగర్ కాలనీలో గల ఆంధ్రప్రభ కార్యాలయం వద్ద మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సహపాత్రికేయులు దాదే వెంకట్ పటేల్, ఇప్ప రాకేష్ పటేల్, పంతం వెంకటేష్ పటేల్, కుల్ల రాజు పటేల్, శ్రీధర్ పటేల్, సతీష్ నాయుడు, కాసాని రంజిత్ లతో కలసి కేక్ కట్ చేసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆ భగవంతుని వేడుకున్నారు. బీసీ నాయకుడిగా మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని వారు కోరారు. అనంతరం జన్మదినం సందర్భంగా సుమారు వెయ్యి మందికి అన్నదానం చేశారు.

# కరాటేతో ఆత్మరక్షణతో పాటు, మానసిక ప్రశాంతత పొందవచ్చు...

- ఎస్ఐలు రమేష్ అజ్మీర, కోటియా, మౌనిక...
- జేకే ఏ ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్, ఆర్కే అసోసియేషన్ ఆధ్వర్యంలో బెల్టు గ్రేడింగ్ టెస్టులు...

**దేవరకొండ టౌన్ జూన్ 10 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** జేకే ఏ ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ దేవరకొండ బెల్ట్ అవార్డు సెర్మని బెల్టులు బహుకరించిన మాస్టర్స్ ముఖ్య అతిథులు దేవరకొండ ప్రాంతంలో కరాటేకు మంచి ఆధారణ ఉన్నది అని తెలియచేసారు కరాటే ద్వారా ఆత్మ రక్షణతో పాటు మానసిక ప్రశాంతత వృద్ధి చెందుతుందని దేవరకొండ కొండమల్లేపల్లి ఎస్సైలు రవ్వ కోటేష్, అజ్మీర రమేష్, మౌనిక, అన్నారు. జే కే ఏ షాటోకాన్ కరాటే అసోసియేషన్ దేవరకొండ బెల్ట్ అవార్డు ల కార్యక్రమాన్ని సోమవారం స్థానిక పిపిఆర్ ఫంక్షన్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎస్సై లు రవ్వ కోటేష్, అజ్మీర రమేష్, మౌనిక లు మాట్లాడుతూ... విద్యతోపాటు ఇతర నైపుణ్యాలను పెంపొం దించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఆర్కేఫౌండేషన్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలలో చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కరాటే స్కూల్ గేమ్స్ తోపాటు జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణిస్తూ భవి ష్యత్తులో ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేయాలని తెలి పారు.



ఈ సందర్భంగా చిన్నారుల ప్రదర్శనను తిలకించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఏకాగ్రత ద్వారా విజయాలు సాధించవచ్చని బాలికలకు కరాటే ఎంతో దోహదం చేస్తుం దని తెలిపారు. తెలంగాణ ఏపీ బెల్టుల ఎగ్జామినర్ రాపోలు సుదర్శన్ మాట్లాడుతూ వివిధ రంగాలలో చిన్నారులు మంచి ప్రతిభను ఘనపరిచారని మాస్టర్ శ్రీనివాసును అభినంది స్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ శ్రీనివాస్ ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ రామకృష్ణ, ఉపాధ్యక్షులు విజయ్, అన్వర్, ప్రేమ్ కుమార్, ఇమ్రాన్, ఎండి మక్బూల్, దయా కర్, శ్రీనివాస్, నరసింహ, మధు, అలంపల్లి రాము, చంద్రకళ మాస్టర్స్ సురేష్, సైదులు, వెంకట్, లక్ష్మణ్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల మేలు కోసమే రైతు నేస్తం..!

**క్రైమ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** రైతుల మేలు కోసమే ప్రభుత్వం రైతునేస్తం కార్యక్రమం అమలు చేస్తుందని జిల్లా వ్యవసాయాధికారి మోహన్ రెడ్డి అన్నారు.మంగళవారం నవాబ్ పేట్ మండలం ఎల్లకొండ గ్రామ రైతువేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి మోహన్ రెడ్డి పాల్గొని ఖరీఫ్ సీజన్పై అవగాహన చేశారు.జిల్లా వ్యవసాయాధికారి మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు తన భూమి వివరాలను ధ్రువీకరించుకొని ప్రభుత్వ పథకాల లబ్ధి పొందడానికి ఆన్లైన్లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు.పంటల ముందస్తు నమోదు ద్వారా విత్తనాలు, ఎరువులు వంటి ఇన్పుట్స్ సమర్థవంతంగా పంపిణీ చేయడానికి ఇది దోహదపడుతుందన్నారు.ఆయిల్పాం పంట ద్వారా మార్కెట్లో డిమాండ్ మెరుగుపడే అంశాలు,పంట మార్పిడి, ప్రాసెసింగ్ పరిశ్రమలు అందుబాటులో ఉండటం వల్ల ఆదాయ వృద్ధి జరుగుతుందని వివరించారు.నేల పరీక్ష పునరుద్ధరణ చర్యలు, సరైన పంటల ఎంపిక, ఎరువుల వినియోగం,పొలాల సంరక్షణకు అవసరమైన చర్యలపై అవగాహన కల్పించారు.ఆధునిక టెక్నాలజీ ఆధారంగా వ్యవసాయాన్ని మార్కెట్ డిమాండ్కు అనుగుణంగా తీర్చిదిద్దడం అవసరమన్నారు.అనంతరం ఆయన మాదిరెడ్డిపల్లి, పులుమామిడి,నవాబుపేట్ గ్రామాలల్లో ఇందిరమ్మ ఇండ్లను తనిఖీ చేశారు. అదే విధంగా పులు మామిడి, నవాబ్ పేటలో ఫర్టిలైజర్



దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.స్టాకు రిజిష్టర్లను,ని ల్వలను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, రశీదులు అందించాలని దుకాణదారులకు సూచించారు. అదే విధంగా రేషన్ దుకాణలకు వస్తున్న రేషన్ బియాన్ని తనిఖీ చేశారు.ఇబ్బందులు రాకుండా ప్రతి ఒక్కరికీ రేషన్ సరుకులు పంపిణీ చేసి దుకాణదారులు ఆదర్శంగా నిలవాలని సూచించారు. అనంతరం పత్తి మొలకలను పరిశీలించి పత్తి సాగులో అధికారుల సూచనలు సలహాలు పాటిస్తూ సాగు చేయాలని రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అనురాధ,ఎంఏఓ జ్యోతి, పంచాయతీ కార్యదర్శులు వెంకటయ్య, సుజిత్, ఆశోక్,నవనీత,ఏఓ రమాదేవి, అదిల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్ని తాకిన ముత్యాలమ్మ దేవర మహోత్సవం



**గుంతకల్లు, జూన్ 10(క్రైమ్ మిర్రర్):** గుంతకల్లు మండల పరిధిలోని జి కొట్టాల గ్రామంలో వెలిసిన ముత్యాలమ్మ తల్లి దేవర మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు దేవర మహోత్సవానికి రెండు తెలుగు రాష్ట్రాల భక్తులు పోటెత్తారు. ఉదయం ఆలయ ప్రధాన పూజారి ముత్యాల గంగరాజు ఇంటి బోనాలతో అడుగడుగునా జలాభిషేకం చేస్తూ నీరాజనంతో



సాయంత్రం అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. డప్పు వాయిదాలతో, బాణసంచలో అమ్మవారిని అంగరంగ వైభవంగా ఊరేగించారు.వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దేవర మహోత్సవానికి ఎలాంటి సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# దీకొండలో అమ్మ మాట- అంగన్వాడి బాట





**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి :** పిల్లల భవిష్యత్తు బంగారుమయం కావాలనే ఉద్దేశంతో అంగన్వాడీ కేంద్రాలలో 2025- 26 సంవత్సరానికి గాను రెండున్నర నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలను చేర్పించుట కొరకై జూన్ 10వ తేదీ మంగళవారం నుండి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం ద్కీండ గ్రామంలో మంగళవారం రోజున అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుభద్ర, అంగన్వాడీ టీచర్ శారద, స్రవంతి, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# శరీర దారుఢ్యానికి, మానసికోల్లాసానికి కరాటే శిక్షణ అవసరం: రాజ్ కుమార్ రెడ్డి

- విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి
- కరాటే, కిక్ బాక్సింగ్ విద్యార్థులకు బెల్టులు, మెడల్స్, షీల్డుల అందజేత

**ఎల్బీనగర్, క్రైమ్ మిర్రర్:** శరీర దారుఢ్యానికి, మానసికోల్లాసానికి కరాటే శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. యొద్ద గోజురియు స్పోర్ట్స్ కరాటే డు ఆర్గనైజేషన్ ఇండియా మాస్టర్ తీగల శ్రీనివాస్, కిక్ బాక్సింగ్ కోచ్ అరుణ్ సింగ్ ఆధ్వర్యంలో కరాటే, కిక్ బాక్సింగ్ విభాగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ విద్యార్థులకు మంగళవారం ఉదయం హైదరాబాద్ ఎల్బీనగర్ లో బెల్టుల ప్రదానోత్సవాన్ని ఏర్పాటు చేశారు. బెల్టుల ప్రదానోత్సవానికి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు బెల్టుల ప్రదానం చేయడంతో పాటు మెడల్స్, షీల్డ్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు చదువుతో పాటు క్రీడారంగంలో రాణించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. కరాటే, కిక్ బాక్సింగ్ విభాగాల్లో విద్యార్థినీ విద్యార్థులకు మాస్టర్లు మంచి తర్ఫీదును ఇస్తున్నారని మాసర్ శ్రీనివాస్, కోచ్ అరుణ్ సింగ్ లను అభినందించారు. అంతకుముందు రాజ్ కుమార్ రెడ్డిని మాస్టర్లు శాలువలతో సత్కరించి, షీల్డ్ ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో కోచ్ కార్తీక్, కిక్ బాక్సింగ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దేవేందర్, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, మాస్టర్లు పాల్గొన్నారు.



## విద్యార్థుల సంఖ్యను పెంపే లక్ష్యంగా పనిచేయాలి: డిఇఓ రమేష్ కుమార్



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** విద్యార్థుల సంఖ్య పెంపు లక్ష్యంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో డిఈఓ రమేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత యూనిఫామ్, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, వర్క్ బుక్స్, మధ్యాహ్న భోజన సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్యాతో పాటు విలువలను అందిస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాల పటిష్ట అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలని ఉద్దేశంతోనే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దశగా ఏర్పాట్లను చేస్తున్నట్లు డీఈవో తెలిపారు. ఇంటింటి ప్రచార బడిబాట కార్యక్రమంలో బడి ఈడు పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల వసతుల కరపత్రాన్ని పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉన్నత పాఠశాలల్లో పని చేస్తున్న శానిటేషన్ కార్మికులకు పరిశుభ్రతపై ఇస్తున్న శిక్షణ తరగతులలో పాల్గొని మాట్లాడారు. పాఠశాలలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మూత్రశాలలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని డిఈఓ ఈ సందర్భంగా సూచించారు. డీఈఓ వెంట మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## చెట్ల పెంపకంపై విద్యార్థులలో అవగాహన పెంచాలి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నూతన విద్యా సంవత్సరం ప్రారంభాన్ని పురస్కరించుకొని నల్గొండ జిల్లా చిట్యాల పట్టణంలోని ఆక్స్ఫర్డ్ స్కూల్లో మంగళవారం జరిగిన వనమహోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు పునః ప్రారంభమైన తర్వాత ప్రతి విద్యార్థి, ఉపాధ్యాయుడు ఒక మొక్క నాటే విధంగా యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని సూచించారు. మొక్కలను నాటిన తర్వాత వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వృక్షాల ప్రాముఖ్యత, వాటి ప్రాధాన్యత, ప్రయోజనాల గురించి విద్యార్థులకు చిన్నతనం నుండే నేర్పించాలని అన్నారు. వచ్చే నెలలో జరిగే హరిత హారం కార్యక్రమంలో అందరూ పాలుపంచుకోవాలని కమీషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పెద్ది నరేందర్, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రవణ్ కుమార్ పాఠశాల ఉపాధ్యాయులు పెద్ది పద్మ, నర్రా భిక్షంరెడ్డి, షమీం ఉన్నిసా బేగం, ఎస్ జ్యోతి, కె మౌనిక, పి రమాదేవి, మాధవి, ఆసియా, కీర్తి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా పున్న కైలాష్ నేత జన్మదిన వేడుకలు

**కేకు కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన కైలాష్ నేత వీరాభిమాని కైసర్**



**సంస్థాన్ నారాయణపుర్, జూన్ 10(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలం కేంద్రంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు ఓయూ జేఏసీ విద్యార్థి ఉద్యమ నాయకులు మునుగోడు ముద్దుబిడ్డ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ నేత జన్మదిన వేడుకల సందర్భంగా కైలాష్ నేత వీరాభిమాని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.అనంతరం ఆసుపత్రిలో ఉన్నా రోగులకు,వృద్ధులకు ఆసుపత్రి సిబ్బందికి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఉస్మానియా యూనివర్సిటీలో అనేక ఉద్యమాలు నడిపి లాఠీ దెబ్బలు వందల కేసులతో జైలు జీవితం గడిపిన గొప్ప ఉద్యమ నాయకులు పున్నా కైలాష్ నేత అని అన్నారు.వారి జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని వారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలనీ వారు ఆయురారోగ్యాలతో ఉండాలంటూ మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారికి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.రాబోయే రోజుల్లో ఆయన కాంగ్రెస్ పార్టీలో మంచి పదవిలో ఉండాలి అని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు. ఈ వేడుకల్లో మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు ఎండీ రహీం షరీఫ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పగిల్ల నరేష్,పత్రిక విలేకరులు కిషోర్ నేత, బోయ అనిల్ కుమార్,వైద్య సిబ్బంది,రోగులు,వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి...!

**డీఈఓ కార్యాలయ సెక్టోరియల్ అధికారిని రజిని...!**

**చిట్టిగిద్ద గ్రామంలో బడిబాటలో పాల్గొన్న ఎస్ఓ...!**



**క్రైమ్ మిర్రర్ / జూన్ (10) వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** బడి బయట పిల్లలను,బడి ఈడు పిల్లలను తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని జిల్లా విద్యాశాఖ కార్యాలయ సెక్టోరియల్ అధికారిని రజిని అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం చిట్టిగిద్ద గ్రామంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయ సెక్టోరియల్ అధికారిని రజిని పాల్గొని విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని చెప్పారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు.నిష్ణాతులైన ఉపాధ్యాయులచే ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బోధన జరుగుతోందన్నారు.విద్యార్థులకు ఆటపాటల్లోనూ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందని అన్నారు.తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి బలోపేతం చేయాలని కోరారు.ప్రైవేట్ మోజులో పడి తల్లిదండ్రులు తమ రెక్కల కష్టాన్ని వృథాచేసుకోవద్దని సూచించారు. స్థానికంగా అందుబాటులో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఇవ్వాలని తల్లిదండ్రులను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అబ్దుల్ రెహమాన్,పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యాయులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంబిటాస్ ప్రైవేటు విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి

**విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి**

**విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలి**

**బిబిఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్,తీగుళ్ల శ్రీనివాస్**



**యాదాద్రి భువనగిరి,జూన్ 10(క్రైమ్ మిర్రర్):** ఎలాంటి అనుమతులు లేకుండా అంబిటాస్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యా వ్యాపారాన్ని చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని విద్యా హక్కు చట్టాన్ని ప్రకటిబందీగా అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్ తీగుళ్ల శ్రీనివాస్ అన్నారు... మంగళవారం చౌటుప్పల్ మండలంలోని అంబిటాస్ ప్రవేట్ విద్యాసంస్థల్లో ఇలాంటి అనుమతులు లేకుండా స్కూల్లో బుక్స్ యూనిఫామ్స్ అమ్ముతున్నారని తెలుసుకొని స్కూల్లో ముందు ధర్నా చేసి బుక్స్ ను మండల విద్యాశాఖ అధికారులతో సీజ్ చెప్పేయడం జరిగింది ఈ సందర్భంగా దాసరి ప్రకాష్ తీగుల శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఎలాంటి అనుమతులు లేకుండా పర్మిషన్ లేకుండా అడ్మిషన్ల పేరుతో తల్లిదండ్రులను మోసం చేసి వేలాది రూపాలు వసూలు చేస్తున్నారని , అనుమతులు లేకుండా అంబికా స్కూల్లో అమ్ముతూ విద్యా వ్యాపారాన్ని కొనసాగుతున్నారని విద్య అనేది సరుకుగా మారిందని విద్యను విద్య లాగే కాకుండా సరుకుగా మార్చుకొని వేలాదిరూపాలు వసూలు చేస్తూ తల్లిదండ్రులను మోసం చేసి దోచుకుంటున్నారని ఇలాంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రవేటు విద్యాసంస్థలకు కొమ్ముకాస్తూ అనుమతి లేకుండా ప్రవేటు పాఠశాల నడుస్తున్న గాని విద్యాశాఖ అధికారులు చూసి చూడంగా వ్యవహరిస్తున్నారు తక్షణమే అధికారులు అనుమతి లేకుండా ప్రైవేట్ పాఠశాలలను గుర్తించి వాటి గుర్తింపు రద్దు చేయాలని విద్యా వ్యాపారం కాకుండా విద్య అందరికీ అందేలా విద్యాభ్యాసం ఉండాలని విద్యా హక్కు చట్టాన్ని ప్రకటిబందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి సాతిరి మనోజ్ మండల ఉపాధ్యక్షుడు దోనూరు శ్రావణ్,వరుణ్ మండల కమిటీ సభ్యులు చీమకుర్త కిషోర్ ,జయంత్ ,వెంకట్, సిద్ధు, మహేష్,శ్రావణ్ ,తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలు, కళ్యాణ లక్ష్మీ ,షాధి ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

- గుండాల మండలాన్ని రాజకీయాల అతీతంగా అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాను
- ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు

**గుండాల క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా : గుండాల మండలాన్ని రాజకీయాలకు అతీతంగా ఈ ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో కళ్యాణ లక్ష్మి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం సంకల్పించిన విధంగా ప్రతి పేద కుటుంబానికి ఇల్లు నిర్మాణం కల్పించాలనే లక్ష్యంతో 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్ల పథకంకు శ్రీకారం చుట్టింది నిజమైన అర్హత కలిగిన వారికి ఇంటి పత్రాలు అందించడం ద్వారా వారి కలలు నిజమవుతున్నాయి అని తెలిపారు రాజకీయ పార్టీ నాయకులు నా వద్దకు వచ్చి మీ సమస్య తెలిపినట్లైతే సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు 146 కోట్ల తో దేవాదుల కాలువ అభివృద్ధి చేసి ప్రతి ఎకరాకు నీళ్లు అందిస్తామని అన్నారు గంధమల్ల రిజర్వాయర్ ద్వారా అనంతరం నుండి మోత్కూరు వాగుకు సాగునీరు అందిస్తామని అన్నారు. సన్న బియ్యంతో పేదవాడు రెండు పూటలా కడుపునిండా తినే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం సన్న బియ్యం అందిస్తున్నారని అన్నారు. ఇల్లు మంజూరైన పత్రాలు తీసుకున్న వారు మూడు నెలల్లో ఇల్లు కంప్లీట్ చేసి బిల్లు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి యే నా లక్ష్యంగా ఎంచుకొని పార్టీ నాయకులు సహకారంతో ఈ ప్రాంతాన్ని అన్ని రకాల అభివృద్ధి చేస్తానని అన్నారు. 105 కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు 365 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్, తాసిల్దార్ ఎస్ హరికృష్ణ, ఎంపీడీవో దేవేందర్ రావు, మాజీ ఎంపీపీ ధ్యాప కృష్ణారెడ్డి, మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు,లింగాల బిక్షం, స్పెషల్ ఆఫీసర్ పద్మావతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలూరు రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# మైనార్టీలకు మొండి చెయ్యి చూపిన కాంగ్రెస్ సర్కార్

- మంత్రివర్గంలో మైనార్టీలకు స్థానం కల్పించాలని డిమాండ్
- మైనారిటీలకు ఈసారి కూడా మంత్రి వర్గంలో నిరాశే మిగిలింది
- కాంగ్రెస్ పై గుర్రుగా ఉన్న ముస్లిం సామాజిక వర్గం
- మైనార్టీల ను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటున్న వైనం
- మండల బిఆర్ఎస్ యువ నాయకుడు మహ్మద్ రియాజ్ ఉద్దీన్

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 10:** తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గంలో ఈసారి కూడా ముస్లిం మైనారిటీ వర్గానికి నిరాశే మిగిలింది. మంత్రి వర్గంలో ఒక్కరికి కూడా చోటు దక్కకపోవడంతో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై గుర్రుగా ఉన్నారు. మమ్మల్ని కేవలం ఓటు బ్యాంకు గా మాత్రమే వాడుకుంటున్నారని వాపోయారు. సామాజిక సమీకరణాలలో భాగంగా ఒక్కరికి కూడ మంత్రి పదవి ఇవ్వకపోవడం పై నర్సాపూర్ నియోజకవర్గ హత్నూర మండల బిఆర్ఎస్ యువ నాయకులు రియాజ్ ఉద్దీన్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వంలో మైనారిటీలకు పెద్దపీట వేసిందని గుర్తు చేశారు. తమ సామాజిక వర్గం అయిన మైనార్టీ నాయకునికి తెలంగాణ మొదటి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిని చేసి, రెండవ సారి ప్రభుత్వంలో హోంమంత్రిని చేసిన ఘనత కేసీఆర్ ది అని అన్నారు. మైనార్టీ నాయకులకు ఎమ్మెల్సీ మరియు



రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్ ల పదవులను అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీలోని రాష్ట్రస్థాయి పదవులను ఇచ్చి మైనార్టీలకు సముచితమైన స్థానం కల్పించిందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకులు మైనార్టీ ఓట్లను దోచుకొని వారికే మంత్రివర్గంలో చోటు కల్పించకపోవడం చాలా సిగ్గుచేటు అని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా జనాభా దామాషా ప్రకారం ఎవరి వాట వారికి ఇవ్వాలని రియాజ్ డిమాండ్ చేశారు.

# కస్తూర్బా బాలికల విద్యాలయంలో వంటకాలపై శిక్షణ శిబిరం

- కేజీబీవీలో కొత్త మెనూ ఫుడ్.. ఇక పై మాంసంతో పాటు గుడ్లు: జిసిడిఓ శోభారాణి
- కేజీబీవీల విద్యార్థినుల సంపూర్ణాభివృద్ధికి ముందడుగు



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి కస్తూర్బా బాలికల విద్యాలయంలో వంటకాలను మరింత రుచికరంగా, పరిశుభ్రంగా తయారు చేయడం కోసం మంగళవారం ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించినట్లు జీసీడీవో శోభారాణి తెలిపారు. జిల్లాలోని 20 కేజీబీవీలో వంట చేసే 94 మంది మహిళలకు 12 రకాల వంటలపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించి, రుచికరమైన వంటల తయారీపై ప్రావీణ్యాన్ని అందజేశామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా శోభరాణి మాట్లాడుతూ.... నాగర్ కర్నూల్ జిల్లా లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థినుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని బలోపేతం చేయాలనే దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబీవీ) తిరిగి ప్రారంభమవుతున్న తరుణంలో, విద్యార్థినులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం ఫుడ్ మెనూను మారుస్తూ నిర్ణయం తీసుకుందని ఆమె చెప్పారు. కేజీబీవీల్లో ఈ నెల 12వ తేదీ నుంచి కొత్త ఫుడ్ మెనూ అమలులోకి రానుందని,కేజీబీవీ బాలికలు ఈ విద్యా సంవత్సరంలో సరికొత్త వంటకాలను రుచి చూడనున్నట్లు తెలిపారు. గురుకుల విద్యాలయాల తరహాలో కేజీబీవీల్లోనూ మెనూ ఉండాలని ప్రభుత్వం సంకల్పించడంతో ఆ మేరకు జిల్లాలోని 20 కేజీబీవీల్లో చర్యలు తీసుకున్నామన్నారు. కొత్త ఆహార పట్టికలో కీలక మార్పులతో దాని ప్రకారం నెలకు రెండుసార్లు మాంసాహారం వడ్డిస్తారని, వారంలో ఐదుసార్లు గుడ్లు అందిస్తారు. ప్రతిరోజు ఆహారంలో నెయ్యి చేరుస్తామని చెప్పారు. ఈ మార్పులు బాలికల ఆరోగ్యానికి, పోషక అవసరాలకు అనుగుణంగా రూపొందించబడ్డాయని కేజీబీవీ పర్యవేక్షణ అధికారిని శోభారాణి తెలిపారు. కొత్త వంటకాల తయారీపై వంట సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కూడా నేడు అందించడం జరిగిందన్నారు. ఒక్కో విద్యార్థినికి గతంలో నెలకు రూ.1225 ఉన్న మెస్ ఛార్జీలను ప్రభుత్వం తాజాగా రూ.1740కి పెంచింది. దీనివల్ల ఒక్కో విద్యార్థినికి అదనంగా రూ.515 ఖర్చు చేయనున్నరని, ఈ పెంపు నాణ్యమైన పౌష్టికాహారం అందించడానికి దోహదపడుతుందని ఆమె తెలిపారు. వేసవి సెలవుల అనంతరం ఈ నెల 12వ తేదీన కస్తూర్బా బాలికల విద్యాలయాలు పునఃప్రారంభం కానున్నాయని, ఆ రోజు నుంచి జిల్లా వ్యాప్తంగా ఉన్న 20 కేజీబీవీల్లోని బాలికలకు ఈ మెనూ ద్వారా ప్రయోజనం అందుతుందని ఆమె తెలిపారు. కొత్త మెనూను విద్యాలయాల్లో ప్రదర్శించడమే కాకుండా బాలికల తల్లిదండ్రులకు కూడా ఆహార పట్టికపై అవగాహన కల్పించనున్నట్లు ఆమె తెలిపారు.

### కొత్త మెనూ ఇదే

ఉదయం: జీరా రైస్, టమాట కిచిడి, సాంబారు, రాగి జావ, ఉప్మా, పూరి, పులిహోర, బోండా, వడ, చపాతి, బూస్టు, అరటి పండు,మధ్యాహ్నం: టమాట పప్పుతో అన్నం, రసం, పెరుగు, ఉడకబెట్టిన గుడ్డు, చికెన్, నెయ్యి,సాయంత్రం: ఉడకబెట్టిన శనగలు, బెల్లం-పల్లీలు, అల్లం ఛాయ్, మిల్లెట్ బిస్కెట్లు, పకోడి, ఎగ్ బజ్జీ,రాత్రి: వివిధ రకాల కూరలతో అన్నం, మజ్జిగ, సాంబారు.ఇది కేవలం ఆహార మెనూ మార్పే కాకుండా విద్యార్థినుల సంపూర్ణాభివృద్ధికి తీసుకున్న మంచి ముందడుగు కూడా. బాలికలు ఆరోగ్యంగా, శక్తివంతంగా పెరగాలంటే శరీరానికి కావలసిన ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్‌తో కూడిన ఆహారం ఎంతో అవసరం అని.. ఈ మార్పుతో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలల్లో కేవలం విద్యలోనే కాకుండా ఇతర కార్యక్రమాలలోను చురుకుగా పాల్గొనేలా చేయాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం బాలికలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న కేజీబీవీల ప్రత్యేక అధికారులు, వంట చేసే మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గ్లైఫోసేట్ - జీవవిధ్వంసక విషం!

- గడ్డినే కాదు జీవులను చంపే విషపు రసాయనం
- వ్యవసాయ విప్లవంలో జీవ హంతకుడిగా రూపాంతరం చెందిన గడ్డి మందు
- భూమిలో జీవానికి భూమిపై మానవాళికి పెనుముప్పుగా మారిన ఈ గడ్డి మందును పూర్తిగా నిషేధించని వ్యవస్థలు, వాడకంపై పరిమితిని విధించాయి, కానీ కొన్ని చోట్ల నిషేధం వున్నా, పరిమితులు వున్నా యథేచ్ఛగా క్రయ విక్రయాలు, వాడకాలు జరుగుతున్నాయి

**అనంతపూర్, జూన్ 10(క్రైమ్ మిర్రర్):** భూమి పుడమిలో జీవాన్ని హరించేది కలుపు కాదు ,కలుపును చంపుతున్న మానవ చర్యలే. దానికి అధినాయకుడిగా మారినది గ్లైఫోసేట్ అనే నాన్-సెలెక్టివ్ హెర్బిసైడ్. ఇది వాడిన భూమిలో జీవం మిగలదు. ఇది ఉన్న చోట మట్టి శ్వాస తీసుకోలేదు, పంటల మీద పడితే మాడి పోతాయి, అది వాడిన గడ్డిని తినే మూగ జీవాలు మృత్యువాత చెందుతాయి, రైతులు, ప్రజలు తీవ్రమైన అనారోగ్యాల బారిన పడతారు

### గ్లైఫోసేట్ అంటే ఏమిటి?

గ్లైఫోసేట్ అనేది ఒక బ్రాడ్-స్పెక్ట్రం కలుపు నివారణ మందు. దీన్ని అమెరికాలోని ఒక ప్రముఖ కంపెనీ మొదటిసారిగా 1970లో "రౌండప్" అనే బ్రాండ్ పేరుతో మార్కెట్లోకి తెచ్చింది. ఇది మొక్కలలోని "ఈ పి ఎస్ పి సింథసిస్" అనే ముఖ్యమైన ఎంజైమ్‌ను నిరోధించి మొక్కల పెరుగుదల నిలిపేస్తుంది. దీన్ని ప్రధానంగా కలుపు మొక్కల కోసం వాడతారన్నప్పటికీ, ఇది పంట మొక్కలు, మట్టి జీవులపై కూడ తీవ్రమైన ప్రభావం చూపుతుంది.

### రైతు ఖర్చు తగ్గడానికి మాయదారి %-% ఆరోగ్యానికి మృత్యుదారి!

రైతులు కూలీల ఖర్చు తగ్గించేందుకు గ్లైఫోసేట్‌ను విస్తృతంగా వాడుతున్నారు. కానీ దీని వలన వారు కలుపును చంపుతున్నట్టు కనిపించినా, భవిష్యత్తులో ఆరోగ్య ఖర్చులు, భూమి నష్టాలు, దిగుబడి తగ్గుదల వంటివి మరింత నష్టం తెస్తున్నాయి.

- 2023లో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధ్యయన ప్రకారం, గ్లైఫోసేట్ పిచికారి చేయడమే కారణంగా నెలకు సగటున 12 మంది రైతులు తీవ్రంగా అనారోగ్యానికి గురవుతున్నారు.
- ఎయిమ్స్ నివేదిక ప్రకారం గ్లైఫోసేట్ వ్యాప్తి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో గర్భస్థ శిశువుల అభివృద్ధిలో లోపాలు 18% పెరిగాయి.

### పర్యావరణ ప్రభావం %-% భూతాపానికి మూలం!

గ్లైఫోసేట్ వల్ల మట్టిలోని ఫంగై, బ్యాక్టీరియా వంటి సూక్ష్మజీవులు నశించి, హ్యూమస్ ఉత్పత్తి నిలిచిపోతుంది. ఇది కార్బన్ నిల్వల తగ్గుదలకు దారితీసి, గ్రీన్ హౌస్ వాయువుల ఉద్గారాన్ని పెంచుతుంది. దీని వలన వాతావరణ మార్పులకు ఇది పరోక్షంగా కారకమవుతుంది. యునైటెడ్ నేషన్స్ ఐ పి పి సి 2022 నివేదికలో స్పష్టం: ఈ "హెర్బిసైడ్ వినియోగం గణనీయంగా పెరగడం వల్ల వాతావరణంపై దుష్ప్రభావాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి."

### భారతదేశంలో గ్లైఫోసేట్ ప్రస్థానం

భారతదేశంలో గ్లైఫోసేట్ అనధికారికంగా "తీవ్రంగా ప్రమాదకరమైన రసాయనం"గా గుర్తించబడినా, ఇప్పటికీ ఇది గ్రామీణ ప్రాంతాల్లో స్వేచ్ఛగా లభిస్తోంది. 2022 నవంబరులో కేంద్ర ప్రభుత్వం పాక్షిక నిషేధాన్ని ప్రకటించినా, అది కేవలం నామమాత్రమే. వ్యవసాయ శాఖకి చెందిన పలు రాష్ట్ర శాస్త్రవేత్తలు దీని వినియోగాన్ని దానంతటదే ప్రోత్సహిస్తూ కనిపించడం శోచనీయం.

### ప్రపంచ దేశాల గ్లైఫోసేట్ నిషేధాలు - తాత్కాలిక బంధనాలు


**శ్రీలంక:** 2015లో గ్లైఫోసేట్ నిషేధం. సి కె డి యూ (క్రానిక్ కిడ్నీ డిసీస్ ఆఫ్ అన్నోన్ ఆరిజిన్) పెరగడంతో నిషేధం విధించారు కానీ అది ఎంతో కాలం కొనసాగలేదు. జర్మనీ, ఆస్ట్రియా, ఫ్రాన్స్, ఇటలీ, నెదర్లాండ్స్ వంటి దేశాలు 2025 లోపే గ్లైఫోసేట్ నిషేధానికి కట్టుబడి ఉన్నట్లు ప్రకటించాయి.

**అమెరికా:** 2018లో కాలిఫోర్నియాలో మొదటిసారి కంపెనీపై కేసు నెగ్గిన రైతుకు 289 మిలియన్ డాలర్ల నష్టపరిహారం విధించబడింది. ఇప్పటివరకు 100,000కి పైగా కేసులు దాఖలయ్యాయి.

**కెనడా:** ఫుడ్ ఇన్‌స్పెక్షన్ ఏజెన్సీ గ్లైఫోసేట్ అవశేషాలు ఆహార పదార్థాల్లో మించిపోతున్నాయని హెచ్చరికలు జారీ చేసింది. కానీ ఈ నిషేధాలు అన్నీ ఎంతో కాలం కొనసాగలేదు మళ్ళీ దాని వాడకం ఆయా దేశాల్లో ఏదేచ్ఛగా పెరిగింది

### తెలుగు రాష్ట్రాల్లో - నిషేధాల మాయా !

ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో అప్పట్లో 60 రోజుల తాత్కాలిక నిషేధం విధించినా%ా% మార్కెట్లలో బహిరంగంగా గ్లైఫోసేట్ లభిస్తోంది. రాష్ట్రాలకు శాశ్వత నిషేధానికి అధికారం లేకపోవడమే దానికి ప్రధాన కారణం. కేరళ, సిక్కిం లాంటి రాష్ట్రాలు మాత్రం రాజకీయ సంకల్పంతో శాశ్వత నిషేధం అమలు చేయగలిగాయి. గ్లైఫోసేట్ మానవ ఆరోగ్యంపై ప్రభావాలు %-% డబ్ల్యూహెచ్ఓ, ఐఏఆర్సి నివేదికలు డబ్ల్యూహెచ్ఓ కి చెందిన ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ క్యాన్సర్ 2015లో గ్లైఫోసేట్‌ను "ప్రాబబుల్ హ్యూమన్ కార్సినోజెన్ (గ్రూప్ 2ఏ)"గా ప్రకటించింది. ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది:



- క్యాన్సర్
- గర్భస్థ శిశువుల లోపాలు
- నాడీ వ్యవస్థ లోపాలు
- శ్వాస సమస్యలు
- చర్మ సమస్యలు, అలర్జీలు
- మూత్రపిండాలు, కాలేయ సమస్యలు

ఇది కేవలం ఆరోగ్య సమస్య కాదు - ఇది సామాజిక న్యాయ పోరాటం! విషపదార్థాన్ని తక్కువ ఖర్చు, తక్కువ శ్రమ అంటూ విక్రయించడం రైతుల ఆర్థిక, శారీరక జీవితాలను చీకట్లో నెట్టివేస్తోంది. ప్రభుత్వం, వ్యవసాయ శాఖ, పరిశోధన సంస్థలు రైతుల అభివృద్ధికి మార్గం చూపించాల్సిన బాధ్యతను వదిలి కార్పొరేట్ కంపెనీల వ్యాపార స్వార్థలకు ఒత్తిడిలో వదిలేస్తున్నారు

### పరిష్కార మార్గాలు

- గ్లైఫోసేట్‌పై శాశ్వత నిషేధం విధించాలి
- జీవ, సేంద్రియ కలుపు నివారణ పద్ధతుల అభివృద్ధికి నిధులు ఇవ్వాలి
- రైతులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలి
- సేంద్రియ విత్తనాలు, జీవ ఉత్పత్తుల అందుబాటు పెంచాలి
- విపత్తులను నివారించే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- గ్లైఫోసేట్‌పై అవగాహన ప్రచారాలు గ్రామస్థాయిలో నిర్వహించాలి

### భూమిని బతికించాలి అంటే గ్లైఫోసేట్‌ను చరిత్రగతం చేయాల్సిందే!

రైతు శ్వాస బతికుండాలంటే, మట్టిలో జీవం కొనసాగాలంటే, భవిష్యత్ పంటల భద్రత కోసం గ్లైఫోసేట్‌కు శాశ్వతంగా చరమగీతం చెప్పాలి! ఒక రైతు కాదు ,ఒక మట్టి కాదు ఒక తరం కాదు, దేశ భవిష్యత్తే ప్రమాదంలో ఉంది. దీన్ని మౌనంగా చూస్తే మనం కూడా జీవిత వ్యతిరేక శక్తుల సహకారులమే అవుతాం. ఇప్పటికైనా రాష్ట్రాల ప్రభుత్వాలు, కేంద్ర పాలకులు, శాస్త్రవేత్తలు కలిసి జీవరక్షణ యజ్ఞం ప్రారంభించాలి.

**" జీవాన్ని కాపాడండి - జీవవిధ్వంసక రసాయనాలను నిషేధించండి!"**

జి. అజయ్ కుమార్
వ్యవసాయ నిపుణులు..

## తాడూరి చంద్రం కు సన్మానం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం శ్రీ భవాని కుమ్మర సంఘం చిట్యాల అధ్యక్షులు తాడూరి చంద్రం సామాజిక సేవ రంగంలో 2025 జాతీయస్థాయి కీర్తిరత్న పురస్కారం వచ్చిన సందర్భం గా కుమ్మర సంఘం తరపున చంద్రం నీ సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆరూరి సత్తయ్య , అరూరి శ్రీను, రాధారపు గిరి ,బొడ్డుపల్లి చంద్రశేఖర్, ఊట్కూరి బాలకృష్ణ, నరుకూరి ఉషయ్య, మాసంపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలకు చెక్

- నేటి కాంగ్రెస్ మీటింగ్ లో నేతల ఎంపికపై చర్చ : కెఎల్ఆర్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలకు పరిష్కారం లభించనుందని తెలిపిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి. భూ సమస్యలపై తుక్కుగూడ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలువురు కెల్లార్ను కలవడం జరిగింది ఈ సందర్భంగా కేఎల్ఆర్ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు తీసుకున్న ఏనుగు జంగారెడ్డిని అభినందించిన అనంతరం మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలుపుతూ ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఇందిరమ్మ కమిటీలదే తుది నిర్ణయమని, 50 నుండి 100 గజాలలో కట్టే ఇండ్లకు ప్రస్తుతం ఉన్న ఇబ్బందులను హౌసింగ్ డిపార్ట్మెంట్, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, రేషన్ బియ్యం పంపిణీలో నెలకొన్న ఫింగర్ ప్రింట్ ఇబ్బందులను పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. అనంతరం సమస్యలతో వచ్చిన ప్రజలను కలిసి వారి సమస్యలకు పరిష్కారం లభించే విధంగా చర్యలు చేపడుతానని భరోసా ఇవ్వడం జరిగింది.



# తెలంగాణ పీసీసీ వైస్ ప్రెసిడెంట్ గా బండి రమేష్ నియామకం

శుభాకాంక్షలు తెలియజేసిన యువ నేత గాదె శివ చౌదరి



**కూకట్ పల్లి, జూన్ 10 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్‌గా వ్యవహరిస్తూ పార్టీ పునరుద్ధరణలో కీలక పాత్ర పోషించిన బండి రమేష్‌కు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) వైస్ ప్రెసిడెంట్ పదవి లభించడం పట్ల కూకట్ పల్లి యువ కాంగ్రెస్ నేత గాదె శివ చౌదరి హర్షం వ్యక్తం చేశారు. పార్టీ కోసం నిరంతరం పనిచేస్తూ అంచలంచెలుగా ఎదిగిన బండి రమేష్‌కు ఈ పదవి రావడం నియోజకవర్గానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. గత కొంతకాలంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో స్తబ్దంగా ఉన్న కాంగ్రెస్ పార్టీకి బండి రమేష్ నాయకత్వంలో మళ్లీ ప్రాణం పోసి, పూర్వ వైభవాన్ని తెచ్చారని అభినందించారు. ప్రజల సమస్యలను పాదయాత్రల ద్వారా గుర్తించి వాటిని పరిష్కరించడంలో బండి రమేష్ ముందున్నారని అందుకే ప్రజల మన్ననలు ఆయనకి అభినందనలుగా మారాయని తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషికి గుర్తింపుగానే పీసీసీ వైస్ ప్రెసిడెంట్ పదవి వచ్చిందన్నారు. బండి రమేష్‌కు నియోజకవర్గం లోని కాంగ్రెస్ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు భారీ స్థాయిలో శుభాకాంక్షలు తెలుపుతున్నారని, ఈ పదవితో మరింత గా నియోజకవర్గంలోని ప్రజల అభివృద్ధికి, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకుడు, తేళ్ల హరికృష్ణ పుట్టినరోజు వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు ప్రేమ కుమార్


**కూకట్ పల్లి, జూన్ 10 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం భాగ్యనగర్ కాలనీలోని ఆంధ్రప్రభ కార్యాలయం వద్ద జరిగిన తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకుడు తేళ్ల హరికృష్ణ పుట్టినరోజు వేడుకకు కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని హరికృష్ణ ని శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పుట్టినరోజు వేడుకలలో జనసేనపార్టీ నాయకులు కొల్లా శంకర్, కలిగి నీడి ప్రసాద్, అడబాల షణ్ముఖ్, పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు పాల్గొని హరికృష్ణ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.




# కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలలో నూతన ఉత్సాహం

- బండి రమేష్ ని పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు
- కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం లభిస్తుంది
- బండి రమేష్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, కార్యకర్తలు

**కూకట్ పల్లి, జూన్ 10 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ పిసిసి పార్టీ పదవుల్లో కార్యవర్గ విస్తరణలో కూకట్పల్లికి సముచితస్థానం లభించి%శీ%ది. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ని పార్టీ ఉపాధ్యక్షుడిగా అధిష్టానం నియమించింది. ఈ మేరకు సోమవారం పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ కేసి వేణుగోపాల్ నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. దీంతో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల్లో ఉత్సాహం వెల్లువెత్తింది. మూసాపేట్ లోని పార్టీ కార్యాలయంలో నాయకులు రమేష్ ని కలిసి పుష్ప గుచ్చాలు, బొకేలు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. 10 సంవత్సరాల తర్వాత రాష్ట్రంలో అధికారానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కి నగరంలో ఒక్క ఎమ్మెల్యే లేకుండా పోయారు. దీంతో పార్టీ తరపున పోటీ చేసిన వారిని ఇన్చార్జిలుగా అధిష్టానం నియమించింది. దీంతో నియోజకవర్గాల్లో పార్టీకి కొంతమేర జోష్ వచ్చింది. కూకట్ పల్లి నుండి పోటీ చేసిన రమేష్ ని నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులయ్యారు. నాటినుండి నిత్యం పార్టీకి, ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సమస్య ఏదైనా ఎంత పెద్దదైనా పరిష్కరించేందుకు శక్తిమేర కృషి చేసారు. దీంతో ఆరు నెలల వ్యవధిలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క కూకట్ పల్లి నియోజకవర్గం నుంచే 20వేల ఓట్లు అధికంగా సాధించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడినా రమేష్ పార్టీని అంటిపెట్టుకొని ఉన్న విధానం కార్యకర్తలు లకు అందుబాటులో ఉన్న తీరు సమస్యల పరిష్కారం కోసం ఆయన చూపే చొరవ నిజాయితీ, పార్టీ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే విధానం అధిష్టానం దృష్టిలో పడింది. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో రమేష్ ని మాత్రమే పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమించేలా చేసింది. దివంగత కాంగ్రెస్ నేత మాజీ మంత్రి పి జనార్ధన్ రెడ్డి మరణంతో



ఉమ్మడి ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలో సరైన నాయకత్వం లేక పార్టీ శ్రేణులు పూర్తిగా డీలాపడ్డాయి. గత టిఆర్ఎస్ ప్రభుత్వ%శీ% కాంగ్రెస్ నాయకుల పై లెక్కకు మిక్కిలి కేసులు పెట్టి వేధించి పార్టీని పూర్తిగా బలహీనపరిచింది. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పోరాటంతో మన ప్రియతమ నేత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణలో అధికారంలోకి రావడం మళ్లీ పార్టీ పునర్జీవం పొందినట్లయి%శీ%ది. నాటి పిసిసి అధ్యక్షుడు నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రమేష్ ని కూకట్ పల్లి నియోజకవర్గ%శీ%లో పోటీలో దించారు. సీఎం నమ్మకాన్ని వమ్ము చేయకుండా రమేష్ ముందుండి పార్టీని నడిపిస్తున్నారు. అన్నా అంటే నేనున్నా అంటూ పిజెఆర్ ను మరిపించేలా రమేష్ ప్రజల కోసం, కార్యకర్తల కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. రమేష్ మరిన్ని ఉన్నత పదవులు పొందాలని అధిష్టానంతో పాటు నాయకులు, కార్యకర్తలు కోరుకుంటున్నారు.


# తెలంగాణ పిసిసి వైస్ ప్రెసిడెంట్ గా బండి రమేష్ నియామకంపై శుభాకాంక్షలు తెలిపిన శేరి సతీష్ రెడ్డి

**కూకట్ పల్లి, జూన్ 10 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పిసిసి) వైస్ ప్రెసిడెంట్ గా నియమించబడిన సందర్భంగా నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం బండి రమేష్ ను స్వయంగా కలుసుకుని శాలువాతో సన్మానించిన శేరి సతీష్ రెడ్డి, ఆయన చేసిన కృషిని ప్రత్యేకంగా ప్రస్తావించారు. బండి రమేష్ కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేస్తూ, అత్యల్ప సమయంలోనే నియోజకవర్గ సమస్యలను పరిష్కరించడం, ప్రజల పట్ల తక్కువ సమయంలోనే గొప్ప విశ్వాసాన్ని ఏర్పరచడం, పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని గుర్తించి, తెలంగాణ పిసిసి అధిష్టానం వారు ఆయనను వైస్ ప్రెసిడెంట్ గా నియమించడం ఎంతో అభినందనీయమైన విషయం అన్నారు. ప్రతి రోజూ నియోజకవర్గంలో పాదయాత్ర చేసి, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఆయన చూపిన చొరవ ప్రశంసనీయమే కాదు, గతంలో నియోజకవర్గంలో పోటీ చేసిన ఇతర నాయకులు ఓటమి అనంతరం స్థానికంగా నిలదొక్కుకోలేకపోయారన్నారు. కానీ ఇక్కడ సమస్యలపై తిరుగుబాటు చేయడమే కాకుండా, బండి రమేష్ ప్రజల నమ్మకాన్ని నిలుపుకోవడంలో అభినందించదగినవారన్నారు. అయన చేసిన కృషిని, ప్రజలపై చూపిన ప్రేమ, పార్టీని బలోపేతం చేయడంలో ఆయన ఎప్పటికప్పుడు దారి చూపారన్నారు. నియోజకవర్గంలో బండి రమేష్ స్థానిక సమస్యలు, అభివృద్ధి పనులపై చేస్తున్న కృషి తో ప్రతిపక్షాలు దిక్కుతోచని పరిస్థితుల్లో పడ్డాయని అన్నారు. ఇలాంటి సమయంలో బండి రమేష్ మరింత ఉన్నతమైన పదవులను పొందాలని, ఆయన నాయకత్వంలో కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయవంతంగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. తన నాయకత్వంలో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా పని చేయాలని, మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. రాబోయే కాలంలో మరిన్ని ఉన్నత పదవులు, గొప్ప విజయాలు బండి రమేష్ కి అందాలని ఆశిస్తూ, ఆయనతో కలిసి కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయాలని కాంగ్రెస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాధు ప్రతాపరెడ్డి, మేకల మైకెల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రకాష్, మార్కెట్ కమిటీ సభ్యులు ఫణీంద్ర కుమార్, మాజీ వైస్ ప్రెసిడెంట్ రేష్మ, బాలాజీ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ రాజ్ పుత్, రామకృష్ణారెడ్డి, గిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ పిసిసి వైస్ ప్రెసిడెంట్ గా బండి రమేష్ నియామకం

- శుభాకాంక్షలు తెలిపిన గొట్టిముక్కల వెంకటేశ్వరరావు



**కూకట్ పల్లి, జూన్ 10 (క్రైమ్ మిర్రర్) :**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులుగా నియమితులైన కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ని వారి నూతన కార్యాలయంలో (కైతలాపూర్) కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా గొట్టిముక్కల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ఎల్లప్పుడు సముచిత స్థానం లభిస్తుందని అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గానికి బండి రమేష్ చేస్తున్న సేవలను అధిష్టానం గుర్తించి ఈ పదవిని అందించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. బండి రమేష్ కు ఈ పదవి రావడంతో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలలో అభిమానుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని అన్నారు.

# భూ భారతి రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలి: తాసిల్దార్ వాజిద్ అలీ

**కోదాడ జూన్ 10 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ:భూ భారతి రెవెన్యూసదస్సును రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ తాసిల్దార్ వాజిద్ అలీ పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ కోదాడ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గుడిబండ అడ్లూరు గ్రామాల రైతులకు, గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవరణలు ఏర్పాటుచేసిన భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. భూభారతి చట్టంలో ప్రభుత్వం అనేక వెసులుబాటు కల్పించిందని అన్నారు. భూమి సమస్యలు ఆర్డీఓ, తాసిల్దార్ సమక్షంలోనే పరిష్కారం అవుతాయని తెలిపారు. దరఖాస్తుల రూపంలో గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. కచ్చితంగా ప్రతి ఒక్కరు దరఖాస్తు ఇచ్చిన తర్వాత రిసిప్ట్ తీసుకోవాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాజేష్ ,ఇర్ల నరసింహారెడ్డి, తుమాటి నాగిరెడ్డి, కుక్కడపు సైదులు కుక్కడపు నాగరాజు, సోమపంగు శ్రీనివాసరావు ,రెండు గ్రామాల రైతులు గ్రామల ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# బాలానగర్ డివిజన్ లో అభివృద్ధి కార్యక్రమాలుపై అధికారులతో సమీక్షా సమావేశం

- ఇందిరమ్మఇండ్ల విషయంలో ప్రజలు అయోమయంలో ఉన్నారు... ప్రభుత్వం తగిన వివరణ ఇవ్వాలి
- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, జూన్ 10 (క్రైమ్ మిర్రర్) :** బాలానగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి మౌలిక సదుపాయాలు కల్పించానని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మంజూరు అయిన అభివృద్ధి పనులు కూడా ముందుకు సాగడం లేదని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం బాలానగర్ డివిజన్లోని పలు అభివృద్ధి కార్యక్రమాలు పై కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తో కలిసి పరిశీలన చేశారు. ముందుగా దిల్ ఖుష్ నగర్ లోని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇందులో ప్రధానంగా విద్యుత్ హైటెన్షన్ లైన్లు సమస్య, డ్రైనేజ్ వ్యవస్థ గురించి ప్రజలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకురాగా సమస్యను వెంటనే పరిష్కరించాలని అక్కడికక్కడే అధికారులకు సూచనలు చేశారు. అనంతరం బాలానగర్ వార్డ్ ఆఫీసు నందు నిర్వహించిన అన్ని విభాగాల అధికారులు, అసోసియేషన్ సభ్యులతో ముఖాముఖి కార్యక్రమంలో ప్రజల నుంచి వినతి పత్రాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా రాజు కాలనీలో రోడ్డు సమస్య, ఇతర కాలనీలో డ్రైనేజ్, విద్యుత్తు, స్ట్రీట్ లైట్ మొదలగు సమస్యలను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకు రాగా ఆయా సంబంధించిన విభాగ అధికారులకు సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. అలాగే చాలామంది నిరుపేదలు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అయోమయంలో ఉన్నారని వారికి ప్రభుత్వం నుంచి తగిన వివరణ ఇవ్వాలని అధికారులకు తెలిపారు. అలాగే గత పది ఏళ్ల కాలంలో బాలానగర్ ను ఎంతో అభివృద్ధి చేసుకున్నామని ఫ్లైఓవర్లు, రోడ్లు మంచినీటి పైప్లైన్లు ఇలా అన్ని రకాల మౌలిక సదుపాయాలతో డివిజన్ ను తీర్చిదిద్దామని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి మాట అటు ఉంచితే నిధులు మంజూరైనా పెండింగ్ పనులు కూడా పూర్తి చేయటం లేదని అసహనం వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకునీ ప్రజలకు ఎక్కడ ఇబ్బంది లేకుండా మౌలిక సదుపాయాలు రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ వ్యవస్థలను మెరుగ్గా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్ని విభాగాల అధికారులు, అసోసియేషన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చటమే ప్రభుత్వ లక్ష్యం...!

- బీబ్లాక్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి..మాజీ సర్పంచ్ వడ్డే రాములు..!
- ఆర్కతలలో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన...!



**క్రైమ్ మిర్రర్ / జూన్ (10) వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని కాంగ్రెస్ పార్టీ నవాబ్ పేట్ మండలం బీ బ్లాక్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,మాజీ సర్పంచ్ వడ్డే రాములు అన్నారు.మంగళవారం నవాబ్ పేట్ మండల ఆర్కతల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారులతో కలిసి మండల బీ బ్లాక్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,మాజీ సర్పంచ్ వడ్డే రాములు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారులు సకాలంలో వేగంగా ఇండ్లు నిర్మించుకుంటే విడతల వారీగా డబ్బులు మంజూరు అవుతాయని చెప్పారు. రాజకీయపార్టీలకు అతీతంగా పేద, నిరుపేదలకు మొదటి విడతలో గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని అన్నారు.మొదటి విడతలో ఇండ్లు రాని వారు ఆందోళన చెందవద్దని దశల వారిగా ప్రతి పేద వాడికి ఇందిరమ్మ వస్తాయని తెలియజేశారు.గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి ఒక్క ఇల్లు కానీ, రేషన్ కార్డు గాని ఇవ్వలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని, ఇన్ని సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడ కూడా లేవు అన్నారు.గత పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి ఏమి చేయలేని,వారు ఈరోజు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.ఇలాంటి వారి మాటలు వినేందుకు ప్రజలు సిద్ధంగా లేరని ఏద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ విజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శిని ఉమ,యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు తలారి శేఖర్,ఉపసర్పంచ్ సంగారెడ్డి, ఇందిరమ్మ కమిటి సభ్యులు రాములు,స్వప్న,నాయకులు గోపాల్ రెడ్డి, దేవయ్య, మాణేయ్య, మల్లేశం, కుమార్, గోపాల్, శంకరయ్య, కిష్టయ్య, సంజీవులు, అంజయ్య, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకముగా చేపట్టిన వంద రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమములో భాగముగా మంగళవారం నాడు మీర్పేట్ నగరపాలక సంస్థ పరిధిలోని 25వ డివిజన్ ఎన్బిఆర్ కాలనీలో పర్యటించి, కాలనీలో గల సమస్యలను తెలుసుకొని డ్రైనేజీ సమస్య నిమిత్తం డ్రైనేజిలో చెత్త ఇతర వ్యర్థాలను తొలగించడము జరిగింది. 29వ డివిజన్లో గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మున్సిపల్ సిబ్బందికి హెల్త్ క్యాంపు నిర్వహించి ప్రస్తుత వర్షకాలం దృష్ట్యా వారికి ఎలాంటి ఆనారోగ్య సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ అదేవిధంగా వైద్యపరీక్షలు నిర్వహించి మెడిసిన్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో కమీషనర్ ఆర్ జ్ఞానేశ్వర్, డిప్యూటీ ఈఈ వెంకన్న, రెవెన్యూ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ రమేష్, టౌన్ మిషన్ కో-ఆర్డినేటర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్, వార్డు అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది, కాలనీవాసులు, వైద్య బృందము పాల్గొనడం జరిగింది.